# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం 08.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# బెంగళూరుకు షాకిచ్చిన లక్నో

### మిచెల్‌సూపర్ సెంచరీ..

**లక్నో:** మిచెల్ మార్ష్ (56 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్స్‌లతో 111) మెరుపు శతకంతో విజృంభించడంతో ఆరు ఓటముల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ ఎట్టకేలకు ఓ విజయం అందు కుంది. గురువారం జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో ఆ జట్టు.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)ను 9 పరుగుల తేడాతో ఓడించింది. పలుమార్లు వరుణుడు అంతరాయం కల్గించగా 19 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో లక్నో నిర్దేశించిన 213 పరుగుల ఛేదనలో బెంగళూరు 203/6 వద్దే ఆగిపోయింది.రజత్ పాటీదార్ (31 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 61), టిమ్ డేవిడ్ (17 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 40) పోరాడారు. మొదట ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిచెల్ మార్ష్ సెంచరీకి తోడు నికోలస్ పూరన్ (23 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 38), రిషభ్ పంత్ (10 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో లక్నో 19 ఓవర్లకు 209/3 పరుగుల భారీ స్కోరు సాధించింది.లక్నో ఇన్నింగ్స్‌లో మార్ష్ ఆటే హైలైట్. పవర్ ప్లేలోనే భారీ సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. హాజిల్‌వుడ్ ఓవర్లో రెండు సిక్స్‌లతో వేట మొదలెట్టిన ఈ హార్డ్ హిట్టర్.. కృనాల్‌కు 4, 6తో స్వాగతం పలికాడు. రసిఖ్ ఐదో ఓవర్లో 97 మీటర్ల భారీ సిక్స్‌కు తోడు మరో రెండుసార్లు బంతిని బౌండరీ లైన్ దాటించాడు. హాజిల్‌వుడ్ వేసిన పవర్‌ప్లే ఆఖరి ఓవర్లో హ్యాట్రిక్ బౌండరీలు బాదిన అతడు.. 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీని అందుకున్నాడు. కృనాల్.. అర్షిన్(17)ను ఔట్ చేయడంతో 95 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అతడే వేసిన 13వ ఓవర్లో సిక్స్‌తో 90లలోకి వచ్చిన మార్ష్.. షెఫర్డ్ బౌలింగ్‌లో వరుస ఫోర్లతో 50 బంతుల్లో సెంచరీని పూర్తిచేశాడు. ఈ లీగ్‌లో మార్ష్‌కు ఇది రెండో శతకం. మార్ష్ నిష్క్రమించినా ఆఖర్లో పూరన్, పంత్ మెరుపులతో లక్నోకు అదిరిపోయే ఫినిషింగ్ టచ్ ఇచ్చారు.భారీ ఛేదనలో షమీ, ప్రిన్స్ ఆరంభ ఓవర్లలో విజృంభించడంతో బెంగళూరు మొదటి 8 బంతుల్లోనే బెతెల్ (4), కోహ్లీ (0) వికెట్లను కోల్పోయింది. 9 రన్స్‌కే ఓపెనర్లను నష్టపోయిన ఆర్‌సీబీని పడిక్కల్, రజత్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఆరంభంలో నెమ్మదిగా ఆడినా క్రీజులో కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపించారు. దిగ్వేశ్‌ను లక్ష్యంగా చేసుకున్న రజత్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. అయితే సాఫీగా సాగుతున్న ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌కు ప్రిన్స్ తన మూడో ఓవర్లో.. పడిక్కల్, జితేశ్ (1)ను ఔట్ చేసి డబుల్ షాకులిచ్చాడు.12వ ఓవర్లో బంతినందుకున్న షాబాజ్.. కెప్టెన్‌ను బోల్తా కొట్టించాడు. చివరి ఐదు ఓవర్లలో ఆర్‌సీబీ విజయానికి 80 రన్స్



అవసరమున్న దశలో ప్రమాదకర టిమ్ డేవిడ్ భారీ సిక్స్‌లతో భయపెట్టి ఆర్‌సీబీ శిబిరంలో ఆశలు రేపాడు. కానీ షాబాజ్ అతడిని ఔట్ చేశాడు. కృనాల్ (28 నాటౌట్), షెఫర్డ్ (23 నాటౌట్) ఆ బాధ్యత తీసుకున్నా ఈ ద్వయం తమ జట్టును గెలుపు తీరాలకు చేర్చలేకపోయింది.

## దూసుకొస్తున్న ద్రోణి

### రెండు తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన



భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పులవల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని తెలిపింది .ఇక తెలంగాణ విషయానికి వస్తే.. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాలవర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు. ఆం ధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపి స్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరు ములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై

# దాడికి బీజేపీ యత్నం




**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు ఆ పార్టీ కార్యకర్తలు**

**కౌశిక్‌రెడ్డిని గదిలోకి పంపి తలుపులు మూసిన గన్‌మెన్**

**ఆయన కారు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన కాషాయ శ్రేణులు**

**బీజేపీ కార్యాలయంపైకి దూసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు**

**లాఠీచార్జ్ చేసిన పోలీసులు.. ఇరు పార్టీల కార్యకర్తల అరెస్ట్**

**కౌశిక్‌రెడ్డిపై బీజేపీ కార్యకర్తల దాడిని ఖండించిన కేటీఆర్**

**వ్యక్తిగత దూషణలు చేస్తే తిప్పికొడతాం : రాంచందర్‌రావు**

## మమతా బెనర్జీకి

# గవర్నర్ షాక్..

### ప్రభుత్వం రద్దు చేస్తూ ఆదేశాలు..

### కొత్త ప్రభుత్వానికి లైన్ క్లియర్



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం పదవికి రాజీనామా చేయబోనంటూ మొండి పట్టుదలతో ఉన్న మమతా బెనర్జీకి గవర్నర్ షాకిచ్చారు. మమత ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. దీంతో 2021--2026 వరకు ఉన్న మమత ప్రభుత్వం అధికారికంగా రద్దైంది. దీంతో ఇకపై మమత సీఎం పదవి కూడా రద్దైంది.గవర్నర్ నిర్ణయంతో రెండు రోజులుగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (2)బి ఆధారంగా మమత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఈ నిర్ణయం గురువారం, మే 7 నుంచి అమల్లోకి వస్తుంది. ప్రభుత్వ రద్దు నిర్ణ యంపై మమతా బెనర్జీ ఇంకా స్పందించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం ఓటమి పాలైంది. బీజేపీ 207 సీట్లతో అధికారం దక్కించుకుంది. దీంతో బీజేపీ ప్రభుత్వం ఏర్ప డాలి. కానీ, ఈ ఓటమిని మమత అంగీకరించడం లేదు. తాము ఓడిపోలేదని, బీజేపీ, ఈసీ కలిసి కుట్ర చేసి తమను ఓడించాయని ఆమె ఆరోపించారు.ఈ నేపథ్యంలో తాను సీఎం పదవికి రాజీనామా చేయబోనని ఆమె అన్నారు. దీంతో ఈ అంశం రాజకీయంగా ఉత్కంఠకు దారితీసింది. మిగతా రాష్ట్రాల్లో సీఎంలు ఫలితాలు వెలువడ్డ మరునాడే రాజీనామా చేశారు. కానీ, మమత ఇంతవరకు సీఎం పదవికి రాజీనామా చేయలేదు. ఈ నేపథ్యంలో గవర్నర్ నిర్ణయం కీల కంగా మారింది. మరో రెండు రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలోని కొత్త ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లో కొలువుదీరనుంది.

## ప్రధాని మోదీ సభకు

# భారీగా జన సమీకరణ

**10న సికింద్రాబాద్ సభ కోసం కమలనాథుల కసరత్తు**

**గద్వాల, కాగజ్‌నగర్, ఖమ్మం మంచిర్యాల, నుంచి రైళ్లు**

**హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభను విజయవంతం చేసేందుకు కమలనాథులు కసరత్తు చేస్తున్నారు. భారీ జనసమీకరణకు సంబంధించి సమన్వయం కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులకు 33 జిల్లాల బాధ్యతలను అప్పగించారు. ఈ నెల 10న సభ జరిగే ఆదివారం సెలవు రోజు కావడంతో అంచనాకు మించి ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని బీజేపీ నేతల అంచనా. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో జనసమీకరణ లక్ష్యాలను నిర్దేశించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం 4 ప్రత్యేక రైళ్లు, పెద్దసంఖ్యలో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలను బుక్ చేసినట్లు సమాచారం. సిర్‌పూర్-కాగజ్‌నగర్, గద్వాల, మంచిర్యాల, ఖమ్మం జిల్లాల నుంచి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశారు. సభకు 2లక్షల మందిని సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు సమాచారం.మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ నేతలతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ మైదానాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తెలంగాణలో వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. హెచ్ఐసీసీలో శంకుస్థాపనతో పాటు జహీరాబాద్‌లో పార్కు,



వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్, జాతీయ రహదారులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.42 రైల్వేస్టేషన్‌లు, రామగుండం ఫర్టిలైజర్లకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు.

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

### డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, మే 07:** రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని



పేర్కొన్నారు.ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# అటవీశాఖ విస్తృత అవగాహన కార్యక్రమం



**వాస్తవం : కాటారం**

కాటారం రేంజ్ పరిధిలోని కాటారం,బొప్పారం, ప్రతాపగిరి గ్రామాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటవీ క్షేత్ర అధికారి జె. స్వాతి సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వన్యప్రాణుల వేట కోసం అడవుల్లో కరెంటు తీగలు వేయడం,ఉచ్చులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు పూర్తిగా చట్ట విరుద్ధమని ఆమె హెచ్చరించారు.ఇలాంటి చర్యల వల్ల వన్యప్రాణులతో పాటు మనుషుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అడవుల్లో అనుమానాస్పదంగా కరెంటు తీగలు, ఉచ్చులు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.తునికి (బీడీ) ఆకుల సేకరణ సమయంలో నిర్లక్ష్యంగా మంటలు వేయడం వల్ల అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వృక్ష సంపదతో పాటు అనేక వన్యప్రాణులు నష్టపోతాయని తెలిపారు. అడవులను అక్రమంగా నరికివేయడం, ఆక్రమణలకు పాల్పడడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,పర్యావరణ సమతుల్యత కోసం అడవులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామాల్లో ప్రజలు అటవీ శాఖకు సహకరిస్తూ అడవుల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్. సురేందర్ (డిఆర్వో-కాటారం సెక్షన్), జె. శ్రీనివాస్ (డిఆర్వో-యామన్‌పల్లి సెక్షన్), పి. చంద్రశేఖర్ (ఎఫ్ఎస్ఓ-దామరకుంట సెక్షన్), ఇ. అర్చన (ఎఫ్ఎస్ఓ-చింతకాని సెక్షన్) పాల్గొన్నారు. అలాగే కాటారం రేంజ్ అటవీ బీట్ అధికారులు రాజేందర్, జయలక్ష్మి, రాజ్‌కుమార్, అశోక్,మొయినుద్దీన్,బి. హరీష్,మోనా కౌసర్,బేస్ క్యాంప్ సిబ్బంది మల్లేష్, రేంజ్ జీపు డ్రైవర్ మహమూద్‌తో పాటు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థినికి ఘనంగా సన్మానించిన

## బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ



**వాస్తవం : మెండోరా**

నిజామాబాదు 2025-26 పదవ తరగతి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, వెల్లటూర్ పదవ తరగతి విద్యార్తిని,విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.పాఠశాల విద్యార్థిని మహిత 572 మార్కులు సాధించి ఆర్మూర్ డివిజన్ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించింది.ఇందులో భాగంగా "బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ" నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు షఫీ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థిని మహితను ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో ఇంకా ఇలాంటి విజయాలు సాధించాలని అభినందించారు.పాఠశాల కరస్పాండెంట్ అజ్మత్ పాష మాట్లాడుతూ మా పాఠశాల పదవ తరగతి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి గొప్ప విజయాన్ని సాధించినందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు.ముమందు ఇంకా శ్రమించి ఇలాంటి విజయాలు సాధిస్తామని దీమా వ్యక్తం చేసారు.పాఠశాల విద్యార్థిని మహితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యా యులందరు అభినందించారు.

## సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**వాస్తవం : భూపాలపల్లి**

సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామ య్యర్ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరం వద్ద జరుగుతున్న అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సరస్వతి ఘాట్‌ను సందర్శించి,ఘాట్‌లో వేస్తున్న పార్కింగ్ టైల్స్ పనులు,సరస్వతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసే పగోడాలు, చలువ పందిళ్ల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ స్థలాలు,శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు,మద్దులపల్లి,పూసుకుపల్లి,బలిజాపూర్ మరియు గోదావరి వంతెన వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం మ్యూజియం పనులను పరిశీలించి,ఈ నెల 18వ తేదీ నాటికి విగ్రహాల ప్రతిష్టాపన వాస్తు ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ,ఈనెల 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించే సరస్వతి అంత్య పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తూ, సుమారు 260 ఎకరాలలో 24 ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పార్కింగ్ ప్రాంతాల్లో త్రాగునీరు,విద్యుత్,వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రతి అర కిలోమీటరుకు ఒక చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సరస్వతి ఘాట్ వద్ద పెద్దఎత్తున తాత్కాలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, పగోడాలు, షాపింగ్ స్టాల్స్, ప్లే జోన్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.జిల్లా చిన్న పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించే విధంగా సుమారు 50 షాపులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.పిండప్రదాన కార్యక్రమాల కోసం గోదావరి తీరం వద్ద ప్రత్యేక చలువ పందిళ్లు ఏర్పాటు చేసి,అక్కడే పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పిండప్రదానం ప్రాంతంలో 20 పడకలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు కంచి స్వామివారు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించనున్నారని, అదేరోజు రాష్ట్ర గవర్నర్ కూడా పుణ్యస్నానం ఆచరించనున్నారని తెలిపారు.గతంలో ఆది పుష్కరాల్లో స్నానం చేయని భక్తులు అంత్య పుష్కరాలకు పెద్దఎత్తున తరలివస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్ల నిర్వహణపై దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,డీఎఫ్‌వో నవీన్ రెడ్డి,ఈఓ మహేష్ మరియు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోహెడలో ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

**వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి**

సిద్దిపేట జిల్లాలోని కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో 2025-26 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 08-05-2026 శుక్రవారం రోజున ఉదయం 10:30 కోహెడ కార్యాలయములో మండల్ లెవెల్ స్క్రీనింగ్ కమిటీ,బ్యాంకర్ల అద్వర్యంలో అర్హులైన వారిని గుర్తించుటకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో జి కృష్ణయ్య తెలియజేశారు.ఆన్లైన్లో నమోదు చేసుకొని ఉన్న కోహెడ మండలం అభ్యర్థులందరూ అట్టి ఒరిజినల్ కాపీలను డౌన్లోడ్ చేసుకుని వారి అర్హత పత్రముల యుక్తముగా సకాలంలో మండల పరిషత్తు కోహెడ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్ కోసం అప్లై చేసుకున్న నిరుద్యోగులందరూ ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందిగా తెలియజేశారు.ఈవి టూ త్రీ వీలర్ వెహికల్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ కార్డు పాన్ కార్డ్ ఇన్కమ్ సర్టిఫికెట్ ఆన్లైన్ ఫామ్ ఫోటో బ్యాంక్ అకౌంట్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. మిల్చు ఎనిమల్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ పాన్ కార్డ్ ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఆన్లైన్ ఫామ్ ఫోటో బ్యాంక్ అకౌంట్ మినిమం 0.10 గుంటల స్థలం (పట్టా పాస్ బుక్ జిరాక్స్) ఉండాలి. సోలార్ పంప్ సెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ కార్డు పాన్ కార్డు ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ ఆన్లైన్ ఫామ్ ఫోటో బ్యాంక్ అకౌంట్ మినిమం రెండు ఎకరాల వ్యవసాయ భూమి (పట్టా పాస్ బుక్ జిరాక్స్) ఉండాలనీ ఇంటర్వ్యూకు నిరుద్యోగులు సకాలంలో హాజరు కావాలని తెలిపినారు.



# అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ్ గదులు ఇవ్వొద్దు

**గుర్తింపు పత్రాలు తప్పనిసరి**
**ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి**
**సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి**

**జగిత్యాల : వాస్తవం**



ధర్మపురి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని లాడ్జ్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి హాజరై లాడ్జ్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రత నిబంధనలు మరియు మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,లాడ్జ్‌లలో గదులు కేటాయించే ముందు ప్రతి ఒక్కరి నుండి ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. వారి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి భద్రపరచాలని, అవసరమైన సందర్భాల్లో పోలీసులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా,లాడ్జ్ ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ప్రవేశ ద్వారాలు, రిసెప్షన్, పార్కింగ్ ప్రదేశాలు మరియు కారిడార్లలో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,అవి 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని తెలిపారు.సీసీ ఫుటేజ్ కనీసం కొంతకాలం భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులకు లేదా సరైన గుర్తింపు పత్రాలు లేని వారికి గదులు కేటాయించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉన్నందున లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన లాడ్జ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పట్టణ భద్రతలో లాడ్జ్ నిర్వాహకుల సహకారం అత్యంత కీలకమని,ప్రజల రక్షణకోసం పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# అటవీ శాఖలో 'అవినీతి'

**లంచం తీసుకుంటూ దొరికిన ఎఫ్‌డీఓ,డీఆర్ఓ**
**చెట్ల నరికివేత కేసు మాఫీ కోసం రూ.10 లక్షల డిమాండ్**
**పక్కా ప్రణాళికతో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో మెరుపు దాడి**

**భద్రాచలం : వాస్తవం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ అటవీ శాఖలో భారీ అవినీతి తిమింగలాలు ఏసీబీ వలకు చిక్కాయి.రోడ్డు నిర్మాణ పనుల్లో దెబ్బతిన్న చెట్లపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు భారీగా లంచం డిమాండ్ చేసిన భద్రాచలం ఎఫ్‌డీఓ సుజాత, చర్ల ఇంచార్జ్ డీఆర్ఓ కృష్ణయ్యలను ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా, పొరపాటున కొన్ని అటవీ శాఖ చెట్లు దెబ్బతిన్నాయి.ఈ విషయాన్ని సాకుగా చూపి, సంబంధిత కాంట్రాక్టర్ లేదా బాధ్యులపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ. 10 లక్షలు ఇవ్వాలని ఎఫ్‌డీఓ సుజాత డిమాండ్ చేశారు. చివరకు రూ. 3.5 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది.బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ బృందం భద్రాచలంలోని అటవీ శాఖ కార్యాలయంపై దాడి చేసింది. కార్యాలయంలో డీఆర్ఓ కృష్ణయ్య సమక్షంలో ఎఫ్‌డీఓ సుజాత రూ. 3.5 లక్షల లంచం తీసుకుంటుండగా అధికారులు వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని, చేతులకు పరీక్షలు నిర్వహించగా రంగు మారడంతో లంచం తీసుకున్నట్లు నిర్ధారించారు.ప్రస్తుతం ఏసీబీ అధికారులు అటవీ శాఖ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు.

## అధికారులను సన్మానించిన సర్పంచులు



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ చందా మండలంలోని పనిచేసి ఇటీవలే బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రాదా రాథోడ్ ఏవో వసంత, డాక్టరేట్ పొందిన చామన్ పల్లి అయిట్ల సుదర్శన్‌ని పలువురు మండల సర్పంచులు శాలువలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మణ చందా ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

**ఆధునిక పనిముట్ల**

## వాడకంపై సమయం ఖర్చు ఆదా

**జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్**




**వాస్తవం : అందోల్**

రైతులు రాయితిపై వ్యవసాయ పనిముట్లు వాడుకంపై సమయం,ఖర్చు,ఆదా అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం – రైతు మహోత్సవం నాల్గవ రోజు లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట పట్టణం లోని మార్కెట్ యార్డ్ లో రైతు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు రాయితీ,ఆధునిక వ్యవసాయ పనిముట్లు,వ్యవసాయ డ్రోన్లు ఉపయోగించడం వల్ల సమయం ఖర్చు ఆదా అవుతుందని రైతులకు అవగాహన కల్పించారు.అందులో భాగంగా రైతు సోదరులు వ్యవసాయ పనిముట్ల రాయితీ గూర్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచి మరిన్ని ఆధునిక పనిముట్లు రాయితీ అందించవలసిందిగా కోరారు,ఈ కార్యక్రమశీలో ఏఎంసీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి,ఆత్మ చైర్మన్ మల్లా రెడ్డి ,వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త అరుణ ,వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి, ఎలక్ట్రిసిటీ డి ఈ శ్రీనివాస్,మండల వ్యసాయాధికారులు శ్రీహరి,చైతన్య,ప్రవీణ,హార్టికల్చర్ అధికారి సమత, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆదేశాలతో పాఠశాల పనులు పున: ప్రారంభం

**వాస్తవం : తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలకేంద్రంలోనిజిల్లా పరిషత్ పాఠశాల గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కేటీఆర్ నూతన బిల్డింగ్ కార్పొరేట్ స్థాయిలో ఉండాలని ఉద్దేశంతోపది కోట్ల సిఎస్ఆర్ నిధులు మంజూరు చేసి పనులు చేపట్టగా సగం పనులు పూర్తి కాగాగత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వంగాని, కాంట్రాక్టర్ గాని అట్టిపని పట్టించుకోకపోవడంతోవిద్యార్థులకు ఇబ్బందిగా మారింది.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాఠశాలను సందర్శించి పత్రికాముఖంగా మాజీ మంత్రి కేటీఆర్ విన్నవించగావారి ప్రతినిధిగాకోండూరి సాంకేత్ రావ్ పాఠశాల కు వచ్చి పరిశీలించారు.ఈ విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది. మరుసటి రోజు కేటీ రామారావు సిరిసిల్లకు రాగా పాఠశాలలో ప్రస్తుత పరిస్థితిపై సంకేత్ రావు ద్వారా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివరించడం జరిగింది. కేటీఆర్ తక్షణమే స్పందించి నేను కాంట్రాక్టర్ ని పంపిస్తాను మీరు పనులు తక్షణమే ప్రారంభించండి. పాఠశాల వేసవి సెలవుల అనంతరం విద్యార్థులకు తరగతి గదులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలియజేశారు, కేటీఆర్ సూచన మేరకు నేడు పాఠశాల పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేయడమైనది. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు కేటీఆర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, స్థానికసర్పంచ్ మోర లక్ష్మీరాజం ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు పసల వేణు,బిఆర్ఎస్ నాయకులు పడిగెల రాజుబండి జగన్, భానుమూర్తి బండి దేవదాస్ కందుకూరి రాములునేరెల్ల అనిల్వారశాల ప్రధానోపాధ్యాయులు చిలుముల శంకరయ్య, మీస రవి తదితరులు పాల్గొన్నారు.

### హిందూ సంఘటిత శక్తి ప్రదర్శనకు

# హనుమాన్ శోభాయాత్ర నాంది కావాలి

యోగా టీం ఆర్గనైజర్ అమరగాని ప్రదీప్ కుమార్

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి



ఈనెల 9వతేదీన జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేసి,హిందూ సమాజ సంఘటిత శక్తిని ప్రదర్శించాలని స్థానిక యోగ టీం ఆర్గనైజర్ అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ మేరకు జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక యోగా టీం సభ్యులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా భారీ హనుమాన్ విగ్రహంతో జూలపల్లిలో శోభాయాత్ర చేపడుతున్నట్లు కులాలకతీతంగా, వర్గాలకతీతంగా యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి హిందువు పైన ఉందని చెప్పారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం,హిందూ సమాజ సంఘటిత శక్తి కోసం వీరహనుమాన్ శోభాయాత్రను చేపడుతున్నారని దానిలో మనమందరం భాగస్వాములు కావాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.ఈ యాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకాలని, గ్రామ ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యోగా టీం సభ్యులు కనపర్తి రాజేందర్,ఎలిగేటి శ్రీనివాస్,పాఠకుల అనిల్, కైలాసం శ్రావణ్,ముత్యాల వేణు,వొల్లాజీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### 10న జరిగే మోదీ సభలో

# లవకుశ ప్రదర్శనతో అలరించనున్న చిన్నారులు

ఇటీవల హిందూ కుటుంబాల సమ్మేళనంలో ఆకట్టుకున్న ప్రజ్ఞశ్రీ, సహస్ర

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

ఇటీవల జూలపల్లి మండల కేంద్రంలో యోగా టీమ్ ఆధ్వర్యంలో జరిగిన హిందూ కుటుంబాల సమ్మేళనంలో లవకుశ ప్రదర్శనతో అందరినీ విశేషంగా ఆకట్టుకున్న అనంతుల ప్రజ్ఞ శ్రీ,వేముల సహస్ర లకు ఈనెల 10వ తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో లవకుశ నాటకం ప్రదర్శించే అరుదైన అవకాశం దక్కింది. జూలపల్లిలోని హిందూ సమ్మేళనంలో చిన్నారుల ప్రదర్శనను తిలకించిన బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్ చక్కటి ప్రదర్శనను మోదీ సభలో చేయాల్సిందేనని సంకల్పించి ప్రత్యేక చొరవ చూపి ఈ చిన్నారులను మోదీజీ సభలో ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశారు.ఇంతటి అరుదైన అవకాశం దక్కేలా ప్రత్యేక చొరవ చూపిన బిజెపి జిల్లా ఇన్చార్జి,బిజెపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్,బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి కి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# లేబర్ కార్డుతో సామాజిక భద్రత



వాస్తవం : రాజేంద్రనగర్

సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి కొరకు భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డును తీసుకోవాలని ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండలం అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి. సలీం, సయ్యద్ కాజా అన్నారు. గురువారం రాజేంద్రనగర్ చింతల్ మెట్ లేబర్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు యొక్క విలువను తెలిపేందుకు అవగాహన కార్యక్రమం జరిగింది. సలీం, సయ్యద్ కాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.వల్య,శంషాబాద్ జూనియర్ అసిస్టెంట్ శ్యాం కుమార్ హాజరై కార్మికులకు లేబర్ కార్డు ఉపయోగాలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి భవన నిర్మాణ కార్మికులు 110 రూపాయలు చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలి లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్డు కాల పరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఈ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా కింద పది లక్షల ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. అలాగే సహజ మరణం కింద రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. వసతి సహాయం, వివాహ కానుక కింద 30 వేల రూపాయలు కూడా అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి కార్మికుడు ఐదు సంవత్సరాలకు ఒకసారి మీ సేవ ద్వారా కార్డుని రెన్యువల్‌చేసు కోవచ్చని అన్నారు.ఈ ప్రక్రియలో లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ లింకు ఉంటుందని మధ్యవర్తు లను ఎవరిని ఆశ్రయించవద్దని వెల్లడించారు.ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ నాయకులు అలీ,ఎం.డి.సాబీ ర్,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి జిల్లాకు చెందిన

# తండ్రి-కొడుకుల ఘనత



వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

పెద్దపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్‌మౌంటనీర్,గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ లెంకల మహిపాల్ రెడ్డి తన కుమారుడు లెంకల వివేకానంద రెడ్డితో కలిసి 2026 మే 2న ఆస్ట్రేలియా ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయిన మౌంట్ కోసియాస్కో పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించారు.పర్వత శిఖరంపై వారు »»Say No To Drugsµµ అనే బ్యానర్‌ను ఆవిష్కరించి,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సందేశాన్ని ఇచ్చారు.ఇదివరకు కూడా వీరిద్దరూ రష్యాలోని యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష తండ్రి-కొడుకులిద్దరినీ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పర్వతాలను అధిరోహించిరాష్ట్రం, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ధర్మారెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి. గురువారం సబితా ఇంద్రారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య,రావుల జంగయ్య, సరికొండ దుర్గేష్,బండ్ల నరేందర్,ప్రొఫెసర్ రవీందర్, గిరిబాబు,కట్టెలమండి గౌతమ్,జైరెడ్డి,రాము యాదవ్, విజయ్,అన్నపురెడ్డి,నీరజ్,ఆకాష్,అఖిల్,రాజు,నాని తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కార్యకర్తల దాడి అమానుషం

**దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**

**వాస్తవం : హుస్నాబాద్**

కరీంనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడడం అమానుషమైనచర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు.గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ పై డ్రగ్స్ అంటూ అనేక ఆరోపణలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అపా ర్థం చేసుకొని దాడికి పాల్పడ్డారని అన్నారు.కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు.బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఇలాంటి చర్యలకు పాల్పడడం వారి నియం తృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు.ఏమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి భౌతిక దాడుల కు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అన్నారు. క్యాంపు కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మె ల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.



# రాష్ట్రానికి వస్తున్న మోడీ సభను సక్సెస్ చేయాలి

**కొడిమ్యాల : వాస్తవం**

దేశ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టి మొదటి సారి తెలంగాణ రాష్ట్రానికి ఈనెల 10న వస్తున్న ప్రధాని మోడీ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు కోరారు కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు బండ నర్సింహారెడ్డి అధ్యక్షతన గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా బింగి వేణు మాట్లాడుతూ మూడోసారి ప్రధాని అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి మొదటి సారి రావడం మండలంలోని బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు , కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయిన నుండి దేశంలో సుస్థిరత, దేశ సంక్షేమం, సమ్మగ్రత దేశ రక్షణ అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని ప్రపంచవ్యాప్తంగా



భారతదేశ కీర్తి ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్న మన దేశ ప్రధాని కి మనమందరము మద్దతుగా ఉండాలని తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కోసం వస్తున్న మోడీ సభను విజయవంతం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మానుపాటి శేఖర్, బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షులు ఇనుగొండ బాబు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లు,గుంటుకు అంజి ,అనిల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏది నిజం అని అంటున్న రాజకీయ విశ్లేషకులు

**వాస్తవం : జూబ్లీహిల్స్**

సోమవారం ఏసీబీ అధికారులు జరిపిన దాడులలో పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగిని శ్రీలత( సర్కిల్ 37) ఒక బిల్డింగ్ పర్మిషన్ కోసం 5 ఐదు లక్షలకు బేరం కుదుర్చుకొని లక్ష రూపాయలు అడ్వాన్స్ తీసుకుంది అంటే నమ్మలేని నిజం గా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెద్ద తలకాయల సూచనల తో వెళ్లి లక్ష రూపాయలు తీసుకొని ఉంటుంది అని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జూబ్లీహిల్స్ వాస్తవం రిపోర్టర్ శ్రీలత తండ్రితో మాట్లాడితే శ్రీలతకు గత 5 నెలల కింద పెళ్లయిందని, భర్త శ్రీలతను మానసికంగా హింసించేవాడని, ఇద్దరికీ కుదరక కోర్టులో ఇరువురి కేసు ఉందని, తన కుమార్తె బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్ళాడని, ఉద్యోగ నిమిత్తం హైదరాబాదులోని పంజాగుట్ట కి దగ్గర్లో చింతలబస్తీ సమీపంలో ఒక్కతే ఉండి ఉద్యోగ విధులను నిర్వహి



స్తూ ఉందని ,తన కుమార్తె ఈ విధంగా ఎలా చేసిందో అర్థం కావట్లేదని అన్నారు. జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగిని ఈ విధంగా చేసింది అంటే ఈ విషయం విని చాలామంది విస్తు పోతున్నారు. ఏది ఏమైనా ఏసీబీ అధికారులు జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగిని లక్ష రూపాయల లంచం తీసుకున్న విషయాన్ని పూర్తిస్థాయిలో విచారించి నిజా నిజాలను బయ టపెట్టాలని కోరుతున్నారు విశ్లేషకులు.

# పేరుకే కొనుగోలు కేంద్రాలా ధాన్యం కొనుగోలు చేసేదెప్పుడు

**ఫోటోలకు ఫోజులు తప్ప రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్న**

**బీజేపీ దళిత్ మోర్చా నాయకులు హరీష్**

**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించారని, ఇ ప్పటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారం భం కాలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యద ర్శి మామిడి హరీష్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొ నుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 నుండి 20 రోజు లు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం వేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేకవ్వం పల్లి సత్యనారాయణ రైతుల సమస్యలను పట్టించుకోవడ ం లేదని, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని విమర్శిం చా రు.కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రా శులు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వా టిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీ సుకోవాల ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వ ర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు.



# మోడల్ స్కూల్‌లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం



**కొడిమ్యాల : వాస్తవం**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైనవనీ ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు. పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమ మెమో,పాస్పోర్ట్ సైజ్ ఫోటో,కులం సర్టిఫికెట్స్‌తో అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఇంటర్‌లో బిపిసి,ఎంపీసీ,సిఇసి గ్రూప్ లు ఉన్నాయి అని ప్రిన్సి పాల్ పేర్కొన్నారు.

# దాడులతో బీఆర్ఎస్ భయపడదు

**హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి**

**వాస్తవం : హుస్నాబాద్**



రాజకీయ పరమైన విమర్శలకు సమాధానం చెప్పాలి కానీ,దాడులు చేయడం సరైన పద్ధతి కాదని, దాడులతో బీఆర్ఎస్ భయపడదని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, మల్లికార్జున్ రెడ్డి అన్నారు,కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బీజేపీ కార్యకర్తలు చేసిన దాడిని ఖండించారు. అధికా రం ఉన్నది కదా అని ఇష్టారాజ్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. అధికారం ఎప్పుడూ ఎవరికీ శా శ్వతం కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు.హు జురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వం సం చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.బీజేపీ నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



# ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలి

జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి

శంకరపట్నం : వాస్తవం



ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ ప్రజాసభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి పిలుపునిచ్చారు.శంకరపట్నం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోదీ సభకు మండలం నలుమూలల నుంచి భారీగా ప్రజలను తరలించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నాయకులకు సూచించారు.ప్రతి గ్రామం నుంచి బీజేపీ కార్యకర్తలు, యువత, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో సభకు హాజరయ్యేలా కృషి చేయాలని కోరారు.దేశ అభివృద్ధి,పేదల సంక్షేమం,యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.సభను విజయవంతం చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ మాట్లాడుతూ, శంకరపట్నం మండలం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలను సభకు తీసుకెళ్లేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.మోదీ సభ చారిత్రాత్మకంగా నిలిచేలా ప్రతి కార్యకర్త హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గద్దపాక ఉపసర్పంచ్ జంగ జైపాల్,నాయకులుదొంగల రాములు,కొయ్యడ అశోక్,రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్,నిమ్మశెట్టి సంపత్,మాందాడి జగ్గారెడ్డి, చెర్ల శ్రీనివాస్,బీజీకే సారయ్య,గొల్లిపెల్లి వెంకటేశం, గిద్దెమారి నర్సయ్య,కుర్రె అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పడి వ్యక్తి మృతి



వాస్తవం : అడ్డగూడూరు

ప్రమాదవశాత్తు తాటు చెట్టు మీద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన చుక్క బిక్షం(42) తాటి చెట్టును నరుకుతుండగా ప్రమాదవశాత్తు అదే తాటి చెట్టు మీద పడి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు.మృతుని భార్య సరిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేష్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చేర్యాల మార్కెట్‌లో రైతుల రాస్తారోకో

వాస్తవం : చేర్యాల





చేర్యాల వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొచ్చి నెలరోజులు గడుస్తున్నా వడ్లు, మక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయడం లేదంటూ రైతులతో కలిసి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు జాతీయ రహదారిపై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.మార్కెట్‌కు వడ్లు, మక్కలు తెచ్చి నెలరోజులుగా కుప్పలు పోసి ఎదురుచూస్తున్నా కాంట వేయకపోవడం, కొనుగోళ్లు మందకొడిగా సాగుతుండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీపీఐ నాయకుల మద్దతుతో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అధికారుల హామీతో విరమణ:సీఐ బానోతు రమేష్ నాయక్ ఫోన్‌లో తహసీల్దార్ దిలీప్ నాయక్‌తో సీపీఐ నాయకులు, రైతులతో మాట్లాడించారు. త్వరగా పరిష్కారం చేస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలి. లేకుంటే మళ్లీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అని సీపీఐ నాయకులు హెచ్చరించారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి బీజేపీ యత్నం

**కరీంనగర్ :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తంబాకులో డ్రగ్స్ కలుపుకొని తింటారని, అందుకే ఆయన తలపై వెంట్రుకలు ఊడిపోతున్నాయనే అనుమానాలున్నాయని.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో భగ్గుమన్న బీజేపీ శ్రేణులు ఆయనపై దాడికి యత్నించాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన పాడి.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ వ్యక్తిగత దూషణలు చేయడం శోచనీయమన్నారు. కేటీఆర్‌కు డ్రగ్స్ పరీక్ష చేయాలని అంటున్నారని.. సీఎం రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ కూడా డ్రగ్స్ పరీక్షలకు వస్తే కేటీఆర్ కూడా పరీక్షలు చేయించుకుంటారని అన్నారు. అసెంబ్లీలో 119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపీలకూ డ్రగ్స్ పరీక్షలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల భద్రతపై అనుమానాలు ఉన్నాయన్న ఆయన.. తన కదలికలపై కూడా రెక్కీ నిర్వహిస్తున్నారని, సమయం వచ్చినపుడు వాటిని బయటపెడతానని పేర్కొన్నారు. కాగా.. బండి సంజయ్ మీద ఆయన చేసిన వ్యాఖ్యలతో భగ్గుమన్న బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడికి ప్రయత్నించారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే గన్‌మెన్ కౌశిక్‌రెడ్డిని, ఇతర నాయకులను గదిలోకి తీసుకువెళ్లి తలుపులు మూసేశారు. బీజేపీ కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలో ఉన్న కౌశిక్‌రెడ్డి కారుపై కర్రలతో దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు.క్యాంపు కార్యాలయం కిటికీలు, పూలకుండీలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలను అడ్డుకునేందుకు యత్నించినప్పటికీ సాధ్యం కాకపోవటంతో స్వల్పంగా లాఠీచార్జి చేశారు. బీజేపీ కార్పొరేటర్‌ను, కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేసి సీటీసీకి తరలించారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ బీజేపీ కార్యాలయం వైపు దూసుకుపోవటానికి ప్రయత్నించగా వారిని కూడా అరెస్టు చేశారు. రెండు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన దాడుల్లో ఒక బీఆర్ఎస్ కార్యకర్త గాయపడ్డాడు. గులాబీ శ్రేణులు బండి సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సంజయ్ దిష్టిబొమ్మను తగులబెట్టారు. అనంతరం పోలీసులు కౌశిక్‌రెడ్డికి వాహనం సమకూర్చి, హుజూరాబాద్‌కు పంపించారు. ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయం, మంత్రి క్యాంప్ ఆఫీస్, డీసీసీ కార్యాలయాల వద్ద పికెట్లు ఏర్పాటు చేశారు. ఇక, కౌశిక్ రెడ్డిపై బీజేపీ శ్రేణుల దాడిని నిరసిస్తూ హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు తరలివచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బీజేపీ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి క్యాంపు కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇరు పార్టీల శ్రేణులూ పరస్పరం కర్రలు, రాళ్లు విసురుకున్నాయి. దీంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేశారు. అనంతరం బీజేపీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఖండించిన కేటీఆర్.. హెచ్చరించిన రాంచందర్‌రావు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలపై బండి సంజయ్ అనుచరుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పట్టపగలు గూండాల మాదిరిగా తమ పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయాల్లోకి ప్రవేశించి ఆఫీసును ధ్వంసం చేయడం దుర్మార్గ చర్య అని గురువారం 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. కళ్ళముందే వారు



ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బ తీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. అయితే.. తమ పార్టీ నాయకులపై ఎవరైనా వ్యక్తిగత దూషణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు హెచ్చరించారు. అసత్య ఆరోపణలను, వ్యక్తిగత దూషణలను తమ పార్టీ తగినవిధంగా తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. బండి సంజయ్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 'సంజయ్‌కి తంబాకు, డ్రగ్స్ అలవాటు లేదని నిరూపించేందుకు మేం సిద్ధం.. దేవుడి సాక్షిగా కుటుంబసభ్యులతో వచ్చి ప్రమాణం చేసేందుకు సిద్ధం..మరి డ్రగ్స్ తీసుకోలేదని దేవుడి గుడి వద్దకు వచ్చి ప్రమాణం చేసే దమ్ము కేటీఆర్‌కు ఉందా?' అని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ సవాల్ చేశారు.